అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 06 మార్చి 2024 పేజీలు : 04

# టిడిపి కార్యాలయం ముందు తెలుగుతమ్ముళ్ల నిరసన



టిడిపి కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న తెలుగుతమ్ముళ్లు

**గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త**

పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు తెలుగుతమ్ముళ్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. వైసిపి కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో అధినాయకత్వం గుంతకల్లు టికెట్‌ను ఆయనకు కేటాయిస్తున్నారన్న ప్రచారం ఊపందుకోవడంతో టిడిపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు మారి డబ్బు బలంతో గెలుస్తాననుకోవడం మూర్ఖత్వమన్నారు. పార్టీ కార్యక్రమాలను ఇక్కడ ఇన్‌చార్జ్‌గా వున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ విజయవంతం చేస్తూ రాష్ట్రంలోనే గుంతకల్లును 20వ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. అయితే ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించాలని కోరారు. గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తే బిసి వాల్మీకులు సహకరించబోమన్నారు. పక్క జిల్లా పేకాట మంత్రిగా పేరొందిన గుమ్మనూరు జయరాం తమకు ఏమాత్రం వద్దని అధిష్టానం జితేంద్రగౌడ్‌కే టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమ్లేట్ మస్తాన్, న్యాయవాది హేమాద్రి, కేశప్ప, హనుమంతు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో మద్దతు ఇచ్చి సహకరించండి

**- అభ్యర్థి అమిలినేని అభ్యర్థన - నియోజకవర్గంలో చర్చనీయాంశం అయిన ఇద్దరు నేతల కలయిక**



హనుమంతరాయ చౌదరితో మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆయన స్వగ్రామం ఎర్రంపల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని సార్వత్రిక ఎన్నికల్లో తనకు మద్దతునిచ్చి సహకరించాలని అభ్యర్థించారు. ఈ సంఘటన నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపిలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, పెద్దాయనగా అభ్యర్థిత్వాన్ని ఆశించిన వారిలో హనుమంతరాయ చౌదరి ముఖ్యులుగా ఉన్నారు. మరోవైపు ఇన్‌చార్జ్ బాధ్యతలు క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన మాదినేని ఉమా మహేశ్వరనాయుడు టికెట్ రేసులో ఉన్న విషయం పాఠకులకు తెలియనిది కాదు. మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడులు ఇద్దరు టికెట్టు తమకంటే తమకంటూ పోటీపడి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న అంశం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఇద్దరిలో ఒకరికి పార్టీ టికెట్టు వస్తుందని భావిస్తున్న సందర్భంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రెండు వర్గాల మధ్య గ్రూపు రాజకీయాల నేపథ్యంలో పార్టీ అధిష్టానం వివిధ సర్వేల ఆధారంగా ప్రత్యేక చర్యలు తీసుకుంది. అనూహ్యంగా ఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్ అధినేతని సురేంద్రబాబుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు టికెట్టు ఇస్తున్నట్లు ప్రకటించడంతో కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో సంచలనంగా మారిన అంశం కూడా పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎర్రంపల్లి గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఇంటిలో కలుసుకుని ఎన్నికల గురించి చర్చించడంతోపాటు ఎన్నికలలో తనకు మద్దతు తెలిపి సహకరించాలని కోరినట్లు తెలియవచ్చింది. వారిద్దరి కలయిక చర్చనీయాంశం అయింది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కలిసి వచ్చిన తర్వాత నిర్ణయాన్ని చెబుతానని హనుమంతరాయ చౌదరి చెప్పినట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా హనుమంతరాయ చౌదరి వెంట నడిచిన పార్టీలో అత్యధిక శాతం నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు వెంట నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళపార్టీ పెద్దల నిర్ణయం ఏ రీతిలో ఉంటుందోనని నియోజకవర్గ వ్యాప్తగా పార్టీక్యాడర్ ఎదురు చూస్తున్నారు. పార్టీ నియోజకవర్గ నాయకులతోపాటు మండల స్థాయి నాయకులను కూడా కలిసి ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయాలని సురేంద్రబాబు జోరుగా ప్రయత్నం చేస్తున్నారు.

# తీవ్ర పోటీ పెట్టుకుని ఇద్దరు నేతలు ఇప్పుడు కలిస్తే ఎలా..

**- రెండు సంవత్సరాల ముందే కలిసి ఉండాల్సింది**
**- టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హై వోల్టేజ్ మాటల తూటాలు**



సమావేశంలో మాట్లాడుతున్న సురేంద్రబాబు

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణదుర్గం పట్టణంలోని కుందుర్పి రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కార్యాలయం ప్రజా భవన్‌లో టిడిపి పార్టీ సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ.. టిడిపి పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం ముందే కలవాల్సింది అంటూ సురేంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్గాలు వీడి ఒక చెట్టు కిందకు వచ్చి ఆ చెట్టు పేరే చంద్రబాబు అన్న నీడలో అందరూ కూడా కలిసికట్టుగా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుని, కళ్యాణదుర్గంలో టిడిపి జెండా పాతడానికి తాను ఎందాకైనా సిద్ధమంటూ సురేంద్రబాబు వెల్లడించారు. గెలుపే లక్ష్యంగా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు దాని ఎంత దూరమైనా వెళ్తానని ఆయన తెలిపారు.

**కళ్యాణదుర్గం టిడిపిలో జోష్ : కార్యకర్తల్లో ఉత్సాహం**

కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు టిడిపి కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానంలో టిడిపి జెండా ఎగురవేయాలని గట్టిగా పావులు కదుపుతున్నారు. కళ్యాణదుర్గం టిడిపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరిని ప్రత్యేకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో నా విజయం కోసం పని చేయాలని అభ్యర్థించడం విశేషం. త్వరలో ఇన్నాళ్లు.. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఉమా మహేశ్వరనాయుడు కూడా కలిసి ఎన్నికల్లో తన విజయం కోసం పని చేయాలని కోరుకున్నట్లు సమాచారం. ఆ ఇద్దరు నేతల ప్రధాన మద్దతు దారులను కూడా క లుపుకుని ఎన్నికల్లో ముందుకెళ్లాలని సురేంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే హనుమంతరాయ చౌదరి మద్దతు దారులు సురేంద్రబాబు విజయం కోసం పని చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా మంగళవారం కళ్యాణదుర్గంలోని కుందుర్పి రోడ్‌లో సురేంద్రబాబు కార్యాలయం ప్రజా వేదికలో టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి





సమావేశంలో పాల్గొన్న టిడిపి నేతలు , సమావేశానికి హాజరైన కార్యకర్తలు

వచ్చినా తోడుగా ఉంటామని, పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 52 రోజులు జైల్లో ఉన్న రోజులు చాలా బాధించాయన్నారు. రాష్ట్రం కోసం చంద్రబాబు కష్టపడుతుంటే, అందరూ సైనికుల్లా పని చేద్దామన్నారు. కళ్యాణదుర్గంలో ఉన్న నాయకులు తీవ్ర పోటీ పెట్టుకొని ఇద్దరు ఇప్పుడు కలిస్తే ఎలా రెండు సంవత్సరాల వివిధ మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ తరపున ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం. సమావేశంలో కార్యకర్తలు, నాయకుల స్ప ందన చూస్తే కళ్యాణదుర్గం టిడిపిలో జోష్ వచ్చినట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# 20 వేలమందితో సభ ఏర్పాటు చేసి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా చంద్రబాబు

**- సీట్లు కేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన చంద్రబాబు**
**- తాటిచెర్ల నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం**
**- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడి**



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో**

పెనుకొండలో రా కదలిరా పేరుతో 20వేల మందితో సభను నిర్వహించి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా అవుతుంది. ఎన్నికల్లో టిడిపి టికెట్లను ఇవ్వడంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఓపెన్ యాక్షన్ పెట్టాడని వైసీపీ నేత, రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేలపై అవాస్తవాలతో పదేపదే ఆరోపణలు చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను ఏ మేరకు అమలు చేశారో ప్రజలకు వివరించి ఓ ట్లు అడగాలని ఆయన టిడిపి అధినేతను డిమాండ్ చేశారు. స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల నుంచి బుధవారం తాను ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎనిమిదవ తేదిన రాష్ట్ర మంత్రులు రోజా, ఉషాశ్రీ చరణ్‌లు మిగతా 4 లో...

# 1500 మంది ఓటర్లు దాటితే అనుబంధ పోలింగ్ కేంద్రం

**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు**



మాట్లాడుతున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తి, మార్చి 5 ప్రభాతవార్త**

ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఉన్న పోలింగ్ కేంద్రానికి అనుబంధంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఓటర్ల జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్‌ఓ కొండయ్య, ఆ నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, మడకశిర గౌరి శంకర్, ధర్మవరం తహశీల్దారు ఇతరులు మిగతా 4 లో...

# ఎన్నికల్లోపు వైసీపీ ఖాళీ కావడం ఖాయం

**- మాజీ మంత్రి పరిటాల సునీత**



పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక గ్రామానికి చెందిన నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన వైకాపా నాయకులు దొడ్డివల లక్ష్మినారాయణ, గోపి, పార్థ, అరవింద్, అదే పంచాయితీ పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కొక్కె శివ, ఉప్పర నరసింహులు, తదతర 6 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే రాప్తాడు మండలం బోగినేపల్లి గ్రామానికి చెందిన నాగేంద్ర, ముత్యాలప్ప, వన్నూరప్ప, అనిల్, కేశవయ్య తదితర 5 కుటుంబాల వారు, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి తిప్పక్క, మాజీ ఉప సర్పంచు తిక్కస్వామి, రామన్న, లక్ష్మన్న, మహేష్, అంగడి మల్లి, లక్ష్మినారాయణ, రుద్రప్ప, ఈశ్వరయ్య, చిన్న ఈశ్వరయ్య, సోమన్న, చిన్న సోమన్న, కపిరాజు, ధనుంజయ, తిప్పయ్య గాలి బ్రహ్మయ్య తదితర 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పరిటాల సునీత కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సునీత మాట్లాడుతూ.. వైసీపీ తీరుతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నాయకులు కూడా విసిగిపోయారని సునీత అన్నారు. అందుకే ఆపార్టీలో ఎవరూ ఉండలేకపోతున్నారన్నారు. ఎన్నికల్లోపు రాప్తాడులో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. టిడిపిలోకి చేరాలనుకున్న వారు ధైర్యంగా రావచ్చని, మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు.

# జిల్లాలో రక్తం పారించిన చరిష్మ చంద్రబాబుది

**- నీళ్లు పారించిన ఘనత వైఎస్ఆర్‌ది - ఇవే టిడిపి, జనసేనకు చివరి ఎన్నికలు - అర్బన్ ఎమ్మెల్యే ఘాటు విమర్శలు**



వృద్ధురాలితో ఆప్యాయంగా ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 5 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో రక్తాన్ని పారించారని, ఆ ఘటనలు జిల్లా ప్రజలు ఎవరూ మరవరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. నగరంలోని రెండో డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై 56 నెలల పాలనలో నగరంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చేశామి, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ. .దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో కృష్ణ జలాలను కరువు సీమ అనంతపురంకు తీసుకొచ్చి రైతాంగానికి తాగునీటిని అందించారన్నారు. చంద్రబాబు హయాంలో పదేపదే శిలాఫలకాలు వేశారు తప్పా, నీటిని అందించాలన్న కనీస ఆలోచన చేయలేదన్నారు. అంతేకాకుండా సాగునీటిగా ఉన్న హంద్రీనీవాను తాగునీటి పథకంగా మార్చిన చరిత్ర చంద్రబాబు అన్నారు. అదే విధంగా ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఏనాడూ చేయలేదని అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్య పెట్టే మాటలు చెబుతారని విమర్శించారు. ఐదేళ్లపాటు బిజెపి, జనసేన, టిడిపిలు కలిసి అధికారం చేపట్టారని నాడు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాను అన్నట్లుగా మరోమారు ప్రజలు అధికారం ఇవ్వాలని, అధికారం ఇస్తే అది చేస్తా.. ఇది చేస్తానని ఏ ముఖం పెట్టుకుని ప్రజలను అడుగుతున్నావని ఆయన ప్రశ్నించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తీసుకొచ్చిన సచివాలయ వార్డు వాలెంటరీ వ్యవస్థతో తమ ముంగిటకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని, ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా కరోనా వంటి విపత్తులో వాలెంటీర్లు తమకు అండగా నిలిచి వారు అందించిన సేవలు ఎనలేనివని ప్రజలు చెబుతుంటే గతంలో వాలెంటరీ వ్యవస్థను కించ పరిచిన చంద్రబాబు నేడు అధికారంలోకి వస్తే వాలెంటరీ వ్యవస్థను కొనసాగిస్తాననిచెప్పడం హాస్యా స్పదంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌లు కలిసి వస్తున్నా మరోమారు రాష్ట్ర ప్రజలంతా వైసీపీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టిడిపి, జనసేనలకు ఇవే చివరి ఎన్నికలని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్పోరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తత అవశ్యం - జిల్లా కలెక్టర్ గౌతమి

**- చరవాణీల లైట్ల వెలుతురులో స్ట్రాంగ్‌రూమ్ గోదాము పరిశీలనగా స్థానిక అధికారుల విధులు**
**- ప్రస్తుత గోదాము పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి..?**





ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్ కేంద్రంను జిల్లా కలెక్టర్ గౌతమి పర్యవేక్షిస్తున్న దృశ్యం, స్థానిక ఎన్నికల అధికారుల వద్ద వివరా లు సేకరిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

**గుంతకల్లు అర్బన్, మార్చి 05 ప్రభాతవార్త**

రాష్ట్రంలో త్వరలో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో ఓటర్లు తమతమ ఓటు హక్కు సద్వినియోగం పట్ల, ఎన్నికల అనం తరం ఓటింగ్ యంత్రాల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ భద్రతల విధుల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక రెవెన్యూ, మున్సిపల్ ఎన్నికల అధికారుల బృందంకు జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తన విధుల లో భాగంగా గుంతకల్లు మార్కెట్‌యార్డులోని స్ట్రాంగ్‌రూమ్ గోదా మును తనిఖీ చేస్తూ పరిసరాలను పరిశీలించారు.

గోదాము కేంద్రం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన రీతిలో మరో ప్రాంతం లేదా అంటూ పలు విద్యాలయాల కేంద్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా స్థానిక అధికారుల విధుల తీరులో కొంతమేర అలసత్వం తీరుండటం గమనార్హం. సదరు స్ట్రాంగ్‌రూమ్ కేంద్రం గోదాము పరిశీలనలో జిల్లా కలెక్టర్ కు స్థానిక అధికార సిబ్బంది తమతమ చరవాణీల వెలుతురును వినియో గంలో తమ విధుల నిర్వహణ చేపట్టిన తీరుండటం కొసమెరుపు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎలాంటి అపశృతులు లేకుండా సకాలంలో లోటు పాట్లును గుర్తించి ఆయా చర్యలను చేపట్టాలని ఆమె అధి కారులకు హుకు ం జారీ చేశారు. సదరు కార్యక్రమంలో గుంతకల్లు ఆర్‌డిఓ వి.శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శేషఫణి, డిప్యూటి తహశీల్దార్ బి.రాము, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, వన్‌టౌన్, రూరల్ సిఐలు రామసు బ్బయ్య, మహేశ్వరరెడ్డిలతో పాటు ఆయా అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## మండల నాయకులు, కార్యకర్తలతో సురేంద్రబాబు సమావేశం


కార్యకర్తలు, నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి సమన్వయ కర్త అమిలినేని సురేంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి పర్యటన, ఎన్నికల ప్రచారం, నేతల సమన్వయం, మండల వారీ సమావేశాలు తదితర అంశాలపై చర్చించారు.

## సామాన్యులతో కలిసి పర్యటించిన ఎంపి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త**


కాఫీ షాపులో వారితో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయ కర్త డా.తలారి రంగయ్య కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాఫీ షాపు వద్ద కాపీ తాగుతూ స్థానిక ప్రజలతో కాసేపు ముచ్చటించారు.

## తారురోడ్డు ఇరువైపులా కంపచెట్లను తొలగించిన సర్పంచ్

**బ్రహ్మసముద్రం మార్చి 05 ప్రభాతవార్త,**

మండలంలోని భరవానితిప్ప పంఛాయితీలోని కపటనింగనపల్లి గ్రామంనుండి పోలేపల్లి గ్రామంవరకు వున్న తారురోడ్డుకు ఇరువైపులా కంపచెట్టు ఎపుగాపెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొన్న సర్పంచ్ శెట్టిగారి మంజునాథ జేసీబితో కంపచెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండాచేసిన సర్పంచ్ వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

## గోవిందయ్యదొడ్డిలో విషపునీరు తాగి 6గొర్రెలు,7 మేకలు మృతి

**బ్రహ్మసముద్రం మార్చి 05 ప్రభాతవార్త,**


చనిపోయిన గొర్రెలను పరిశీలిస్తున్న డాక్టర్ నవీన్

మండంలోని గోవిందయ్య దొడ్డి గ్రామంలో రైతులు ఎరువులు కలిపిన నీరుతాగి 6 గ్రొర్రెలు,7 మేకలు మృతి చెందాయి రైతులు బొమ్మయ్య,రామానుజులు మేపుకోసం తీసుకెళ్ళి గొర్రెలు,మేకలు విషపునీరు తాగి మృతిచెంది నట్టు పశువైద్యాదికారి నవీన్‌కుమార్‌కు విషయం తెలపడంతో గొర్రెలకు పోస్టుమార్టం చేసి ఎరువులు కలిపిన నీరుతాగి మృతిచెందినట్టు నిర్ధారించారు ప్రభుత్వం నుండి 2గొర్రెలు, రెండు మేకలకు వైస్ఆర్ పశుభీమాకింద ఒక్కోదానికి రూ6000 ఇన్సూరెన్స్ కోసం ఉన్నతాదికారులకు నియేదిక అందజేస్తానని డాక్టర్ తెలిపారు

## పాలవెంకటాపురం గొల్లలదొడ్డిలో ఎంపి నిధులతో తాగునీటి సమస్యతీర్చిన నాయకులు

**బ్రహ్మసముద్రం మార్చి 05 ప్రభాతవార్త,**


బోరు వేస్తున్న దృశ్యం

మండంలోని పాలవెంకటాపురం పంఛాయితీ గొల్లలదొడ్డి గ్రామంలో త్రాగు నీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపి,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య దృష్టికి నాయకులు తీసుకెళ్ళడంతో ఎంపి నిధుల మంజూరుచేసిన నిధులలో భాగంగా వైసీపి నాయకులు నూతన బోరు వేయగా త్రాగునీరు పుష్కలంగా వచ్చినట్టు తెలిపారు.తాగునీటి సమస్య తీర్చిన ఎంపిగారికి,వైసీపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.

## శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో 7న మహిళా దినోత్సవ వేడుకలు

**చిలమత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీకళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఏపి స్టేట్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ వడ్డిసుధాకర్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవాన్ని ఈనెల 7వతేదీన దేమకేతేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధరంగాల్లో ఎంపికచేసిన మహిళామణులను సత్కరించనున్నట్లు నిర్వాహకులు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి పురుషోత్తంరెడ్డి, సర్పంచు ఈడిగ తిరుమలేష్, ఎంఇఒ పద్మప్రియ, సిడిపిఒ రెడ్డి రమణమ్మ, తదితరులు హాజరవుతారని తెలిపారు.

## లేపాక్షి దేవాలయంలో హుండీ లెక్కింపు

**లేపాక్షి, మార్చి 5 ప్రభాతవార్త**


హుండీ లెక్కిస్తున్న దృశ్యం

పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం హుండీని మంగళవారం లెక్కించారు. హుండీ లెక్కింపులో 5,68,870 రూపాయల ఆదాయం సమకూరినట్లు లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తిలు తెలిపారు. నాలుగు నెలలకు ఒకసారి హుండీని లెక్కించడం జరుగుతుందని ఇందులో భాగంగానే ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ హుండీని లెక్కించినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో హిందూపురం అనంత పద్మనాభస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్రుడు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

**లేపాక్షి, మార్చి 5 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో ఈ నెల 18వతేదీ నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఇఒ నాగరాజు తెలిపారు. మండల కేంద్రంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపి రెసిడెన్సియల్ పాఠశాలలో రెండు కేంద్రాలు ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. విద్యార్థులు పరీక్షలకు అరగంట ముందు హాజరు కావాలని ఎంఇఒ సూచించారు.

## సుజలాన్ కంపెనీ విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**బెలుగుప్ప, మార్చి 5 ప్రభాతవార్త**


విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేస్తున్న సుజలాన్ కంపెనీ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుజలాన్ కంపెనీ గ్రూపు వారు పదో తరగతి విద్యార్థులకు 80 మందికి పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. 8, 9 విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి 100 మందికి పెన్నులు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులకు 500 మార్కులు పైన వచ్చిన వారికి 2వేలు, 500 మార్కులు వచ్చిన వారికి 1000 అందజేస్తామని సుజలాన్ గ్రూపు వెంకటరమణ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, మహ్మద్ రఫీ, రాజశేఖర్, కొండారెడ్డి, శంకర్‌రెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసిన ఆర్డిటి సంస్థ

**బెలుగుప్ప, మార్చి 5 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు క్రికెట్ స్టేడియంను ప్రారంభించి 80వేలు విలువ చేసే స్పోర్ట్స్ మెటీరియల్‌ను ఆ పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ హై స్కూల్‌కు ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే ఆర్డిటి సంస్థ వారు తీరుస్తారని విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిఐకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు భక్తాదులు

**శెట్టూరు, మార్చి 5 ప్రభాతవార్త**


సిఐ యువరాజ్

మండలంలోని లక్ష్మింపల్లి గ్రామంలో వెలిసినటువంటి అతి పురాతనమైన శివాలయం ఉంది. ఇంతకు ముందు మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన యువరాజ్ విధి నిర్వహణలో గ్రామానికి వచ్చినప్పుడు శివాలయం సందర్శించారు. అప్పుడు భక్తాదులు శివమాలదారులు ఎస్సైని ఇక్కడ చాలా మంది భక్తాదులు వస్తుంటారు. వారికి నీటి సౌకర్యం లేదు. సహాయం చేయాల్సిందిగా ఎస్సైని వేడుకొన్నారు. దీనికి స్పందించిన ఎస్సై కచ్చితంగా నీటి వసతిని కల్పిస్తానని మాట ఇచ్చారు. అందులోనే వారు ఎస్సై నుంచి సిఐగా ప్రమోషన్ అయి వేరే స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. శివరాత్రి దగ్గర పడుతుండటంతో గ్రామస్తులు ఒక మారు సార్‌కు ఫోన్ చేసి పరిస్థితి తెలియజేశారు. వెంటనే స్పందించిన సిఐ బోరు బండిని రప్పించి బోర్ వేయించారు. పుష్కలంగా నీరు పడింది. పని చేసేది వేరే జిల్లా అయినా కూడా పని చేసినటువంటి మండలం మర్చిపోకుండా గ్రామస్తులు ఫోన్ చేసినందుకే స్పందించి శివాలయం ముందర బోరు వేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి గొప్ప పనిని చేసినటువంటి సీఐ కుటుంబానికి ఆ శివుని కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని శివమాలదారులు దీవించారు.

## సురేంద్రబాబుకు భారీగా స్వాగతం

**శెట్టూరు, మార్చి 5 ప్రభాతవార్త**


కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతున్న సురేంద్రబాబు

కళ్యాణదుర్గం అసెంబ్లీ టిడిపి తరపున పోటీ చేస్తున్న అమిలినేని సురేంద్రబాబు మండలానికి ప్రథమంగా విచ్చేసినందుకు తెలుగుదేశం-జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లి ఘన స్వాగతం పలికారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు మండల కేంద్రానికి చేరుకొని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబుకి భారీ ఎత్తున టపాసులు పేల్చుతూ స్వాగతం పలికారు. మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్ స్వగృహానికి, ఎమ్మెల్యే అభ్యర్థి, తాలూకాలోని ముఖ్య నాయకులు తేనేటి విందుకు హాజరయ్యారు. తర్వాత ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు చంద్రబాబును ముఖ్యమంత్రిని, సురేంద్రబాబును ఎమ్మెల్యేను చేసుకుందామని ముక్తకంఠంతో తెలియజేశారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి కళ్యాణదుర్గం టికెట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అధిక మెజార్టీతో గెలిపొంది వారి రుణం తీర్చుకునేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, కంబదూరు మాజీ జడ్పిటిసి రామ్మోహన్‌నాయుడు, సీనియర్ నాయకులు చోళ మల్లికార్జున, చింతలపల్లి సర్పంచు, శెట్టూరు సర్పంచు ఊరాల కుమార్, నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, మాజీ ఎంపిపి చితప్ప, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు పై పోరాటానికి సిద్ధం కావాలి...

**రాయదుర్గం, మార్చి 05 ప్రభాతవార్త:**


సమావేశంలో మాట్లాడుతున్న బీఎం. నాదల్

స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై పోరాటానికి అందరూ సిద్ధం కావాలని స్టీల్ ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు బిఎం. నాదల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఏపీఎన్జీఒ భవనంలో స్టీల్‌ప్లాంట్ సాధన సమితి అధ్యక్షులు నాదల్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పిడిఎస్‌యు, మహిళా సమాఖ్య, ఆల్ మెగా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హాజరైయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ సాధన కోసమై తాను ఎల్లప్పుడూ మద్దతు ఇస్తానని నాదల్‌కి తెలిపారన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే అనేక మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో పోటిచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు వారి మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్, కుద్రేముక్, పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో స్టీల్ ప్లాంట్ సాధనకై ఉద్యమాలు చేపడుతామని పేర్కొన్నారు. తాము ఏ రాజకీయ నాయకులకు మద్దతు కాదని, నిరుద్యోగ యువకుల పట్ల నిరంతరం పోరాటమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బంగి శివ, సిఐటియు మల్లికార్జున, ఏఐవైఎఫ్ కొత్రేష్, ఏఐఎస్ఎఫ్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఫ్లెక్సీలు చించివేత

### - నాకెవరూ శత్రువులు లేరు ఎంపి అభ్యర్థి శాంతమ్మ

**హిందూపురం, మార్చి 5 ప్రభాతవార్త**


ఫ్లెక్సీలు చించివేసిన దృశ్యం


కంటతడి పెట్టిన శాంతమ్మ

పట్టణంలోని హౌసింగ్‌బోర్డు మారుతినగర్ లేఅవుట్‌లో వైసిపి పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. పుట్టపర్తిలో ఒక కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం తిరిగి హిందూపురంలోని తన నివాసానికి రాగానే ఈ విషయాన్ని గుర్తించారు. వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి పరిశీలించి విచారణ చేపట్టారు. సిసి కెమెరాలు లేకపోవడంతో ఎవరు ఈ పని చేశారన్నది తెలియరాలేదు. కాగా సాయంత్రం మీడియాతో శాంతమ్మ మాట్లాడుతూ తనకు ఎవరు శత్రువులు లేరని కానీ తన ఫ్లెక్సీలను చించి వేయడం బాధ కలిగించిందన్నారు. అందరిని తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని చెబుతూ ఉద్వేగానికి గురై కంట తడి పెట్టారు. ఫ్లెక్సీలు చించివేసి రాజకీయాలు చేయడం సరైందికాదని ఆమె హితవు పలికారు. ఈ విషయం తెలియగానే వైసిపి నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుంటుమారెమ్మకు ప్రత్యేక పూజలు...


ప్రత్యేక అలంకరణలో ఉన్న కుంటుమారెమ్మ అమ్మవారు

**రాయదుర్గం రూరల్, మార్చి 05 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్లాపురం సమీపాన ఉన్న కుంటుమారెమ్మ దేవికి మంగళవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాభిషేకం, పుష్పలంకరణ, వస్త్రఅలంకరణ, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు తదితర పూజలను చేపట్టారు. అనంతరం ఆంధ్ర, కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆహాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## డిప్యూటి తహాసీల్దార్‌గా రఘు

**రాయదుర్గం రూరల్, మార్చి 05 ప్రభాతవార్త:**

రాయదుర్గం డిప్యూటి తహాసీల్దార్‌గా రఘు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక తహాసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహాసీల్దార్‌గా పనిచేస్తున్న సురేష్‌బాబు గుమ్మఘట్ట మండలానికి బదిలీ కావడంతో ఆ స్థానంలో గుమ్మఘట్టల్లో పనిచేస్తున్న డిప్యూటి తహాసీల్దార్ రఘు రాయదుర్గం డిప్యూటి తహాసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద మౌళికసదుపాయాలు తప్పని సరి '

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్


పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**సత్యసాయి జిల్లా మార్చి 05 ప్రభాతవార్త ప్రతినిధి**

పోలింగ్ కేంద్రాల వద్ద మౌళికసదుపాయాలు తప్పని సరిగా ఏర్పాటు చెయ్యాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారును ఆదేశించారు.మంగళవారం సత్యసాయి జిల్లా చిలమత్తురు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనల ప్రకారం జరుగుతాయన్నారు.ఈ పోలింగ్‌లో పాల్గొనే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబందిత అధికారును ఆదేశించారు.వికలాంగ ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో రావడానికి వీలుగా ర్యాంపులు ఏర్పాటు చెయ్యాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో విధిగా త్రాగునీటి వసతి,నిరంతర విదుత్ సరఫరా,మరుగుదొడ్లు,పారిశుద్యం పనులపై దృష్టిసారించాలన్నారు.పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎట్టి పరిస్థితుల్లోను ఓటర్లను ప్రభావితం చేసే ప్రచారాల ఫ్లెక్సి బ్యానర్లు,పోస్టర్లు తదితర వాటిని లొలగించాలని,వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తి చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విభాగపు సంబందిత అధికారులు పాల్గోన్నారు.

## గుండె పోటుతో రిటైర్డ్ హెచ్‌ఎం మృతి


పరామర్శిస్తున్ననాయకులు

**బుక్కపట్నం మార్చి 05 ప్రభాతవార్త**

బుక్కపట్నం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం నూలు నాగభూషణ మంగళవారం ఉదయం గుండెపోటు తో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న స్థానిన వైసీపి నాయకులు సంతాపం వ్యక్తం చేసి వారి కుంటుంబాన్ని పరామర్శించారు.వారిలో బుక్కపట్నం ఎంపిపి, శ్రీధర్‌రెడ్డి,జడ్‌పిటిసీ శ్రీలతాగోవర్ధన్‌రెడ్డి,గసికవారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, రత్నాకరం పతాంజలి,నీలూరి ఈశ్వర్,చిత్ర నారాయణస్వామి, యువనాయకులు రవి సున్నపురాళ్ల,వైయస్ఆర్‌సీపి నాయకులు కార్యకర్తలు పరామర్శించడం జరిగింది.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**డి.హీరేహాళ్, మార్చి 05 ప్రభాతవార్త:**


గవిసిద్దేశ్వర ఆలయాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు...

అసాంఘిక పరమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు.


ఎన్నికల ఏర్పాట్లు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ

మంగళవారం ఆయన రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్‌బాబుతో కలిసి డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ నెల 8వ తేదీన జరుగనున్న మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని మండల పరిధిలోని శ్రీగవిసిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగనున్న మహాశివరాత్రి వేడుకలను బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మండల పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాయదుర్గం నియోజకవర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ల వారిగా సమస్యాత్మక వివరాలను పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలు, గతంలో ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీల వ్యక్తుల మధ్య జరిగిన గొడవలు అరికట్టడం తదితర అంశాలపై సీఐకు సూచనలు ఇచ్చారు.ఈసందర్భంగా ఆయనరాయదుర్గంనియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట కర్ణాటక సరిహద్దులో ఉన్నందున కర్ణాటక నుండి అక్రమ మద్యం రవాణా కాకుండా గట్టి బందోబస్తు చేపట్టాలని సీఐకు ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి అడ్డుకట్ట వేయాలని ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట ప్రజల దాహార్థిని తీర్చేందుకే త్రాగునీటి బోర్లు..

**కణేకల్లు, మార్చి 05 ప్రభాతవార్త:**


బోరు వేయిస్తున్న దృశ్యం...

మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో కేంగుంట కాలనీ నందు వైస్ ఎంపిపి రాధా కేశవరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ వన్నూరమ్మ ఆధ్వర్యంలలో మంగళవారం ప్రజలు దాహార్థిని తీర్చేందుకు తాగునీటి కోసం రెండు బోర్లు వేయించామని, దీంతో నీళ్లు పుష్కలంగా పడ్డాయని వారు పేర్కొన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కేంగుంటలో బోర్లలో నీళ్లు పుష్కలంగా పడటంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. కేశవరెడ్డికి మరియు సర్పంచ్ వన్నూరమ్మకు, వైసీపీ నాయకులు హనుమంతుకు కేంగుంట ప్రజలు ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.

## పేదలకు అసైండ్ భూమి అందించిన ఘనత సీఎం జగన్‌దే... మెట్టు

**బొమ్మనహాళ్, మార్చి 05 ప్రభాతవార్త:**


భూమి పట్టాలను పంపిణీ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి..

అర్హులైన ప్రతి పేదలకు అసైండ్ భూమిని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిదేనని నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నేమకల్లు గ్రామంలో నిరుపేదలకు అసైండ్ భూమి పట్టాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అసైండ్ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న సామాన్యులందరికి ఆ భూమిపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి యజమాన్య హక్కును కల్పిస్తోందన్నారు. భూములు సాగు చేసుకుని జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర, ఎంపిపి పద్మా చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రమేష్, ఎంపిటిసి చిక్కన్న, కోఆప్షన్ మెంబరు బాబు, ఉపసర్పంచ్ తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్లు, మెప్మా ఆర్పీలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవు..మున్సిపల్ కమీషనర్

**రాయదుర్గం, మార్చి 05 ప్రభాతవార్త:**


విలేకర్లతో మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ కిషోర్...

సచివాలయ వార్డు వాలంటీర్లు, మెప్మా ఆర్పీలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వారి పై చర్యలు చేపడుతామని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలో వైసీపీ అభ్యర్థి వెనుకాల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ కొంత మంది వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రచరాల్గోన్న వాలంటీర్లు, మెప్మా ఆర్పిలును పరిశీలించి వారికి నోటీసులు ఇచ్చి చట్ట పరంగా ఎన్నికల కమీషన్ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకోని, రిపోర్టులను ఎన్నికల కమీషన్‌కు మరియు జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. సచివాలయ అడ్మిన్లు, వాలంటీర్లు ఎవరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ముందస్థు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి మును ముందు జరుగకుండా అందరికి నోటీసులు పంపించడం జరుగుతుందన్నారు.

## నేడు నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

**కణేకల్లు, మార్చి 05 ప్రభాతవార్త:**

మండలంలోని గోపులాపురం గ్రామంలో నేడు నిజం గెలవాలి అనే కార్యక్రమానికి నారా భువనేశ్వరీ రానున్నారని, ఈ కార్యక్రమాన్ని మండల తెదేపా నాయకులు విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లాలెప్ప మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలను నారా భువనేశ్వరీ నిజం గెలవాలి అనే పేరుతో పరామర్శిస్తోందన్నారు. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని గోపులాపురం గ్రామంలో నేడు(బుధవారం)సాయంకాలం 7గంటలకు నిర్వహిస్తున్నారన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేపా నాయకులు, మహిళలు, పట్టణ నాయకులు, అనుబంధ కమిటి సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాయలసీమ చిత్రలేఖన పోటీల ఫలితాలు


చిత్రలేఖనం పోటీల ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారక రాయలసీమచిత్రలేఖన పోటీలను రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన అధ్యయన అండ్ అభివృద్ధి కేంద్రం అనంతపురం కేంద్రంగా నిర్వహించింది. రాయలసీమ ఇతి వృత్తం నేపథ్యంగా సాగిన ఈ పోటీల ఫలితాలను సమన్వయకర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, సలహా మండలి సభ్యులు సీమ ఉద్యమ నాయకుడు బొజ్జా దశరథరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, దేవిద్, శరత్‌కుమార్‌రెడ్డి, శేషాద్రిలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 118 మంది చిత్రకారులు చిత్రించిన 125 చిత్రాలు పోటీలకు వచ్చాయి. పదివేల రూపాయల బహుమతులు ఈ సందర్భంగా విజేతలకు అంద జేశారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి బీరే గంపమల్లయ్య, సొరకాయల పేట, పామిడి మండలం, అనంతపురం జిల్లా (రూ. 3వేలు), ద్వితీయ బహుమతి కాకర్లపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా (రూ.2వేలు), తృతీయ బహుమతి బడిగె రాజశేఖర్, చింతర్లపల్లి, శెట్టూరు మండలం, అనంతపురం జిల్లా (రూ.వెయ్యి) అందుకున్నారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి ఎ.హర్షవర్ధన్ (9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముదిగుబ్బ, సత్యసాయి జిల్లా రూ.2వేలు), ద్వితీయ బహుమతి బి.హిమబిందు ( 9వ తరగతి, శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, వేంపల్లి, వైఎస్ఆర్‌సిపి కడప జిల్లా రూ.వెయ్యి), తృతీయ బహు మతి కర్రి రేణిత (9వ తరగతి కేంద్రీయ విశ్వవిద్యాలయం, బాబామెట్ల, విజయనగరం జిల్లా రూ.1000) అందుకొన్నారు. న్యాయ నిర్ణేతలుగా యల్ఆర్ వెంకటరమణ, చిత్ర కళా నిపుణులు, డాక్టర్ అంకె శ్రీనివాస్, సహాయ ఆచార్యులు, ఆర్ట్స్ కాలేజీ వారు వ్యవహరించారు. పోటీలకు వచ్చిన ఈ చిత్రాల ప్రదర్శనలతోపాటు పుస్తకంగా కదూఅ వెలువరిస్తామని సభ్యులు డాక్టర్‌యస్.వాసంతి, యం.రవికుమార్, తిమ్మాపురం ప్రకాష్, మెట్టుపల్లి జయదేవ్‌రెడ్డి ప్రకటించారు.

# యువతలో నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు సైబర్ హుడ్ యూత్ పార్లమెంట్


బహుమతులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, రైపళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రైపర్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా రిజిస్ట్రార్ జి.భార్గవి, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, జాతీయ యువ అవార్డు గ్రహీత బిసాటి భరత్, రైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మనాభరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ గోపీనాథ్, జ్యూరీ నెంబర్ జి.ఎల్ఎన్. ప్రసాద్, ఓ.ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎ న్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగాశుభ, సత్య సౌమ్య రెడ్ క్రాస్ సెక్రెటరీ మోహన్‌కృష్ణ, రూడ్ సెట్ ట్రైనర్ ఉషారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి జిల్లా రిజిస్ట్రార్ జి.భార్గవి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువత రాజకీయాల్లోకి రావాలని పేర్కొన్నారు. యువత కేవలం వృత్తి పరమైన విద్యనే కాకుండా చట్టసభల్లో అడుగు పెట్టి చట్టాలను చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం బిసాటి భరత్ మాట్లాడారు. యూత్ పార్లమెంట్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన యువతకు జ్ఞాపిక, ప్రశంసా పత్రంను బహుకరించారు. యూత్ పార్ల మెంటులో పాల్గొన్న యువతకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియే షన్ కార్యదర్శి వై.పవన్, ఎన్‌వైకె ఆఫీస్ సిబ్బంది రూబీ, సాయి, రాఘవేంద్ర కిరణ్‌సాయి, ఆశీర్వాదం, యువతీ యువకులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోండి - ఎన్నికల అధికారి వెన్నెల శీను


మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను


సమీక్ష సమావేశానికి హాజరైన నియోజకవర్గ అధికారులు

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను అధికా రులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆరు మండలాల ఎన్నికల నిర్వహణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికల సమ యంలో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందస్తు సమాచారం సేకరించాలని పోలింగ్‌స్టేషన్ పరిసరాల పరిస్థితిని పరిశీలించి ఏవైనా లోటుపాట్లు ఉంటే ముందస్తుగా తెలియజేయాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నాయని తెలిస్తే అట్టి వారిపై కన్నేసి ఉంచాలని, మహిళలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ప్రత్యేకంగా అవకాశం కల్పించాలన్నారు. తమతమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వ్యక్తులు కానీ, నేరస్తులను కానీ గమనిస్తూ ఉండాలని మద్యం, డబ్బు, వస్త్రాలను ప్రజలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బు బలం, కండ బలం ఉపయోగించి ఎవరైనా అక్రమాలకు పాల్పడే సమాచారం అందితే అట్టి వారిపై నిఘా వేసి ఉంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి, శింగనమల తహశీల్దారు శోభన్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకట రామిరెడ్డి, డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, ఆరు మండలాల నుంచి ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# ఎఐఎస్ఎ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టెస్ట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన సభ


బహుమతులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 మోడల్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు నరసింహ, అబ్దుల్ ఆలం, అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రంగస్వామి, డాన్స్ మాస్టర్ జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు రమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థు లలో భయం వెళ్లగొట్టాలని ఎఐఎస్ఎ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టెస్ట్ గత నెల నిర్వహించడం జరిగింది. టెస్ట్ మోడల్ టెస్ట్ సంబంధిం చిన మంగళవారం అనంతపురం లోని ఆర్ట్స్ కళాశా లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి 25 మందికి బహుమ తులను అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో ఎ ఐఎస్ఎ జిల్లా మహిళా నాయ కురాలు ప్రతిభ భారతి, సుమా ంజలి, సంధ్య ఎఐఎస్ఎ సోషల్ మీడియా పవన్ కళ్యాణ్, ఎఐసిటియు నగర కార్యదర్శి షామీర్, నాయకులు నరసింహా, మహబూబ్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు - 32 మంది ఎంపిక


ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు

అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గేబ్రియల్ అండ్ హిటాచి కంపెనీ ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో 32 మంది ఈసిఈ, ఈఈఈ మెకానికల్ విభాగానికి సంబంధించిన పివికెకె ఐటి పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జియస్‌యస్ వైభవ్ తెలియజేశారు. ఎంపికైన వాళ్లకి టెక్నికల్ ఇంజినీర్లుగా కంపెనీ నియమిస్తుందని తెలియజేశారు. వీళ్లకి సంవ త్సరానికి 2.16 లక్షల వేతనం ఉంటుందని, వీరు హోసూరులో జాబ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.పల్లె వెంకటకృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. కేవలం మా కళాశాలలో బిటెక్ విద్యార్థులకే కాకుండా పాలిటెక్నిక్ విద్యార్థులకు కూడా ప్లేస్మెంట్ అవకాశాలు కల్పిస్తున్నామని ఈ సంవత్సరం ఇది ఐదవ కంపెనీ అని, ముందు ముందుకు కూడా మరిన్ని కంపెనీలు కూడా రాబో తున్నాయని తెలియజేశారు. అలాగే సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా ప్లేస్మెంట్ ఆఫీసర్స్ బి.జయచంద్ర, ఈయన్ రోజా జి.వెంకటేష్‌లు, కె.జయలక్ష్మి సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గొర్రెకు సిజెరియన్


గొర్రెకు ఆపరేషన్ చేస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం అక్కం పల్లికి చెందిన శివ అనే గొర్రెల కాపరి గొర్రె గత వారం రోజులుగా ఈన లేక ఇబ్బ ంది పడుతోంది. సదరు గొర్రెల కాపరి ప్రాంతీయ పశువై ద్యశాల అనంతపురంకు తీసుకుని రాగా అక్కడ వైద్యులు పరీక్షించి లోపల గొర్రెపిల్ల చనిపోయిందని, తప్పని సరిగా ఆపరేషన్‌చేయాల్సి ఉందని తెలిపారు. అ క్కడి వైద్యులు మండల కేంద్రంలోని శింగ నమల సహాయ సంచాలకులు డా.జి.పద్మనాభంకు రెఫర్ చేయడం జరిగింది. ఆయన వెంటనే గొర్రెను పరీక్షించి సిజెరియన్ చేసి లోపల చనిపోయిన గొర్రెపిల్లను తల్లికి ఎటువంటి అపాయం లేకుండా బయటకి తీసివేశారు. అనంతరం తల్లి గొర్రెకు ఫ్లూయిడ్స్ యాంటి బయోటిక్స్ ఇచ్చి పంపడం జరిగింది.

# 10న ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర యంలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో (ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను 5వ తరగతి, ఇంటర్ మిడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసిన విద్యార్థుల కోసం ఈ నెల 10న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్‌డబ్ల్యూ ఆర్ఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ మురళీ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇంటర్‌కి మధ్యాహ్నం 1 నుంచి 4:30 గంటల వరకు జరుగును. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్‌లో కనబర్చిన పరీక్ష కేంద్రంలో నిర్దిష్ట సమయము కన్నా 30 నిమిషాల ముందు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్‌లో విద్యార్థుల ఫోటో తప్పుగా ప్రింట్ అయితే విద్యార్థుల ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుతోపాటు పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

# టీసీసీ పరీక్షల ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

గత ఎడాది డిసెంబర్ 17న జరిగిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (టీసీసీ) పరీక్షల ఫలితాలు ఈనెల 4వ తేదీ విడుదల అయినట్లు డీఈవో బి.వరలక్ష్మి, ఏసి గోవిందునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్లు రాష్ట్ర పరీక్షల కార్యాలయం నుంచి అనంతపురం కమలానగర్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన తర్వాత పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు.

# చర్మకారులకు గొడుగులు పంపిణీ చేసిన సాకే రామతీర్థ


గొడుగులు పంపిణీ చేస్తున్న ఎమ్‌హెచ్‌పిఎస్ నేతలు

అనంతపురం రూరల్,

మార్చి 05 ప్రభాతవార్త:

అనంత నగరంలోని చర్మకారులకు మాదిగ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామతీర్థ చర్మకారులు వేసవవి ఎండలకు ఉపశమనం కోసం మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల ను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నా యని, ఎస్సీ కాలనీలకు కనీసం మౌలికసదుపాయాలు కల్పించ డంలో విఫలమయ్యారన్నారు. మాదిగలపై జరుగుతున్న దాడులను అరికట్టా లని,అదే విధంగా మాదిగలకు కేటాయించిన నిధులను మాదిగల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు చర్మకారులను తగిన సహయ సహకారాలు అందించాల న్నారు. గత 12 సంవత్సరాల నుంచి వేసవి కాలం సమయంలో చర్మకా రులకు గొడుగులను పంపిణీ చేస్తు సమాజంలో వారు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటీ పరిష్కరానికి కృషి చేయడంతో పాటు వారి పిల్ల చదువు లకు తగిన సలహలు సూచనలు ఇస్తూ వారిని చైతన్యవం తులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాము,రామన్న, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి మరింత అభివృద్ధి చేసి చూపుతాం

## - శింగనమల వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు


ఎన్నికలప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపుతామని నియోజక వర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు తెలిపారు. మంగళవారం ఆయన గార్లదిన్నె మండలం ఇల్లూరు, కేశవాపురం, కొప్పల కొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరిస్తూ, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం దాదాపు ఐదు సంవత్సరాలలో సంక్షేమ పథకాల ద్వారా చేసిన లబ్ధిని కుటుంబాలకు వివరి స్తూ, ఇలాంటి గొప్ప సంక్షేమం మళ్లీ మనకు రావాలి అంటే వైఎస్ఆర్‌సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగనన్న పాలనలో ప్రతి గడపకు మేలు

## - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి


నార్పలలో పర్యటిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

ప్రతి గడపకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త వీరాంజినేయులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కాలనీల్లో వారు వైసిపి నాయకులు, కార్యకర్తలో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను పలుకరిసూన్త రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ కుల వృత్తులకు జగనన్న ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో వున్నప్పుడు వారి వర్గానికి మాత్రమే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మోసపూరిత హామీలతో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ వస్తున్నారని వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి తరుపున వీరాంజినేయులును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరాంజినే యులు మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా ప్రజలు బాగుండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నివాలన్న లక్ష్యంతో జగనన్న అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి మరింత ఎక్కువ జరగాలంటే జగనన్నను మరోమారు ముఖ్య మంత్రిని చేసుకోవాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘు నాథరెడ్డి, మండల అధ్యక్షులు బుసగాని నాగేశ్వర రావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మోరుసు రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైసిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం వాసికి డాక్టరేట్ పట్టా


బి.మానసరెడ్డికి డాక్టరేట్ అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్,

మార్చి 5 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని తపోవనం నగర్‌కు చెందిన బి.మధన్ మోహన్‌రెడ్డి, బి.అఖి లల చిన్న కుమార్తె బి.మానసరెడ్డి కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాల వైద్య విద్య పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డాక్టరేట్ అవార్డులు అందజేశారు. కర్నూలు మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం రాత్రి గ్రాడ్యుయేట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ హాజరయ్యారు. వైద్య విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు చక్కని సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా బిమ. మానసరెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని, చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తన జీవితాన్ని ఉన్నతంగా మార్చుకునేందుకు అంచెలంచెలుగా చదివి ఉన్నత స్థానాన్ని పొందాలన్నారు. ఈ సందర్భంగా బి.మానసరెడ్డి తన తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు, గ్రామ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో గత 5 రోజులుగా వృక్షశాస్త్రం, సూక్ష్మజీవశాస్త్రం అధ్యాపకులందరికీ నూతన విద్యా విధానం 2020 పాలసి ప్రకారం సింగిల్ మేజర్ విషయాలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనికిగాను కర్నూలు, అనంతపురం, పుట్టపర్తి జిల్లాల నుంచి 26 మంది అధ్యాపకులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముందస్తుగా నాలెడ్జి రిసోర్స్ పర్సన్‌ను రాష్ట్ర వ్యాప్తగా ఎంపిక చేసుకొని గత నెల జనవరిలో రెండు వారాల పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో ఇప్పించటం జరిగింది. దీనికిగాను డాక్టర్ నారాయణ, శ్రీదేవి, డా.పల్లవి హాజరయ్యారు.

# విద్యాదాఘాతానికి గురైన పెయింటర్‌ను పరామర్శించిన పెండ్యాల శ్రీలత

## - రూ.5 వేల ఆర్థికసాయం - పార్టీ అండగా ఉంటుందని భరోసా


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పెయింటర్ షెక్షావలి విద్యుదాఘాతానికి గురికావాల్సి వచ్చిందని జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆరోపించారు. విద్యుదాఘా తానికి గురైన పెయింటర్ షెక్షా వలిని మంగళవారం ఆమె చంద్రబాబునాయుడు కొట్టాలలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైరు తొలగించడంతో కాలనీలోని ఇళ్లకు, గోడలకు విద్యుత్ సరఫరా అవుతోందని దీంతోనే విద్యుత్‌షాక్‌కు గురై గాయాలయ్యాయన్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు కాలనీలో పర్యటించి ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని ఆమె సూచించారు.

# సాయిట్రస్ట్ ద్వారా ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి నేత్రదానం


నేత్రాలను తీసు కుంటున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

అరవిందనగర్‌లోని సత్యసాయి కళ్యాణమండపంలో మేనేజ ర్‌గా పనిచేస్తున్న కె.సాయికిషోర్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సాయిట్రస్ట్ సిబ్బంది మృతుని కుటుంబసభ్యులను సంప్రదించి నేత్రదానంపై అవగా హన కల్పించారు. అనంతరం సాయి ట్రస్ట్ ద్వారా ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి నేత్రదానం చేయుటకు వారు అంగీకరించారు. అనం తరం ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ నాగరాజు ఆధ్వర్యంలో రెండు నేత్రాలను సేకరించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రాన్ని అందచేశారు.

# అధ్యాపకులు బోధన సామార్థ్యాన్ని మెరుగు పర్చుకోవాలి


శిక్షణ కార్యక్రమం అనంతరం సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

భోధన రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధన సామర్థ్యా న్ని మెరుగు పర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి సూచించారు. వృక్షశాస్త్ర జీవశాస్త్ర అధ్యాపకులకు వారం రోజులుగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతన విద్యావిధానం 2020 ప్రకారం ఉన్నత విద్యలో అనేక మార్పులు వచ్చా యనితెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రంలో కళాశాల విద్యాశాఖ ఈ ఏడాది నుంచి సింగిల్ మేజర్ సబెజక్టులకు ప్రవేశ పెట్టి అధ్యాపకులకు ప్రత్యేక చొరవతో శిక్షణ కార్యర్కమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, నారాయణ, పల్లవి, బోధనలో నూతన పద్దతుల గురించి తెలియజేశారు. శిక్షణ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మద్దతు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యేను కోరిన అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మె ల్యే హను మంతరాయ చౌదరిని ఎర్రంపల్లిలో ఇంటికి వెళ్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమి లినేని సురేంద్రబాబు కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భ భంగా టిడిపి అధినేత చంద్ర బాబు తనకు టికెట్ ఎందుకు నిరా కరించారో తేల్చుకొని తర్వాత నిర్ణ యం చెబుతాను అని హను మం తరాయ చౌదరి తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేశానే తప్ప ఎలాంటి అవినీతి కార్యక్రమాలకు, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ లేదని మాజీ ఎమ్మెల్యే పెద్ద మనస్సుతో తన విజయానికి సహకరించాలని అమిలినేని సురేంద్రబాబు కోరారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ ఫీజును తగ్గించాలి

## - ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డికి వినతి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ ఫీజును తగ్గించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయ్యస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల రెండు నాలుగు ఆరు సెమిస్టర్ సంబంధించి ఫిబ్రవరి ఒకటో తేది నుంచి హాస్టల్ ప్రారంభం అయినది ఏప్రిల్ చివరి వారానికల్లా సెమిస్టర్ పరీక్షలు ముగుస్తాయి. ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ చివరి వారినికి మదు నెలలు గడుస్తుంది. ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేర్లు నరసింహా యాదవ్, వంశీ నగర కార్యదర్శి ఉమా మహేష్ నాయకులు హరికృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపనకు విరాళం అందజేత


విరాళం అందచేస్తున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ మరోమారు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. రుద్రంపేట పంచాయతీ వికలాంగులకాలనీలో శ్రీఆం జనేయస్వామి దేవాలయంలో శ్రీరామ్ భక్త హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు తన వంతు సహకారం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి మేరకు విరాళం ప్రకటించా రు. మంగళవారం ప్రత్యేక పూజ లు నిర్వహించి దేవాలయం కమి టీ సభ్యులకు 20 వేల రూపాయలను అందచేశారు. జనసేన, టిడిపి పార్టీల ప్రజా ప్రభుత్వ స్థాపనకు శ్రీఆంజనేయస్వామి ఆశీస్సులు కావాలని ప్రార్థించారు. అనంతరం టిసి వరుణ్‌తో పాటు జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావును శాలువాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కిరణ్‌కు మార్, నగర కార్యదర్శి కుమ్మర మురళి, ఆకుల అశోక్, వీర మహిళలు అంజలి, వర్షిత, అరుణ, నాయకులు విజయ్ రాయల్, బళ్లారి అనిల్, శ్రీహరి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పి.రామాంజులరెడ్డి, S/o పి.సంజీవరెడ్డి, రంగరాజుకుంట, అనంతపురం 515414 నందు నివసిస్తున్నారు. పి.రామాంజులరెడ్డి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైములు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : EGUDURI VIAWANATHA

SY NO: 302, 303-A,303-B,303-C, 301-B, Total: 91 Sq yards

The property is situates in TADIPATRI mandal with the following particulars.

DOC NO: 584/2001

East: ఇదే సర్వే నం లో గల ప్లాట్ నెం. 4B 2,

South: 20 అడుగులు వెడల్పు గల రోడ్డు,

West : 30 అడుగులు వెడల్పు గల రోడ్డు,

North: ఇదే సర్వే నం లో గల ప్లాట్ నెం. 1A.

ఈ మధ్యలో ఉండే ప్లాట్ కొలతలు

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI



వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, Chitrachedu Mahesh (old name) S/o Chitrachedu Subramanyam, Kotanka(v),Garladinne(M),Anantapur-515731. Changing my name from Chitrachedu Mahesh (old name) to Chitrasedu Mahesh (new name), Hence forth, I am being called as CHITRASEDU MAHESH for all purposes.

(Ro.No. 51505)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# పలువురిని ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి


పరిపాలన అధికారి జి.అంజన్‌బాబుకి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్,

మార్చి 5 ప్రభాతవార్త

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని, చంటి బిడ్డ తల్లులను, గర్భవతులైన మహిళ ఉద్యోగ ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమ య్య కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తీవ్రమైనటువంటి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వైద్యుల సూచనల మేరకు ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహ్మద్ జిలాన్, మండలాల నాయకులు శేషప్ప, గంగాధర్, సంపత్‌కుమార్, చంద్రమోహన్, శ్రీనివాసులు, ఆదిశేషయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో సాంకేతిక.. వినూత్నంగా టిడిపి కార్యక్రమాలు

## - బాబుతో నేను.. వాట్సాప్ గ్రూపులో చేర్పించేలా ప్రచారం - ఇంటింటికీ సూపర్-6 క్యాలెండర్, బాబుతోనే పాంప్లెట్స్ పంపిణీ - శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత



కార్యక్రమానికి హాజరైన పార్టీ నేతలు

అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో

ఇప్పటికే జనంలోకి విస్తృతంగా వెళ్తున్న రాప్తాడు టిడిపి శ్రేణుల్ని సాంకేతి కత వైపు మళ్లిస్తూ.. ఇంటింటికీ మరింత ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విధంగా పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబు సూపర్-6 పథకాల ప్రచారం, బాబుతో నేను లాంటి విభిన్న కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మా ట్లాడుతూ.. బాబుతోనే నేను అనే కార్యక్రమంలో ఒక క్యూఆర్ కోడ్ స్కానర్ తో కూడిన ప్రచార పత్రం ఉంటుందని, దానిని ఇంటింటికీ తీసుకెళ్లి.. ప్రతి ఒక్కరి మొబైల్‌లో స్కాన్ చేయాలని సూచించారు. దీని ద్వారా చంద్ర బాబు నాయుడు పాల్గొనే ప్రతి కార్యక్రమం వారికి చేరుతుందన్నారు. అలాగే పార్టీ సంబంధించిన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన కిట్లను కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులకు అందజేశారు. వీటిని ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత మీదేనని సునీత వారికి సూచించారు.

# ఉరవకొండలో తాగునీటి సమస్య పరిష్కారానికి పటిష్టమైన చర్యలు చేపట్టండి

## -హంద్రీనీవా నీటితో నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపండి -కలెక్టర్‌కు రాసిన లేఖలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని తాగునీటి సమస్య అధికమవుతోందని దాని పరిష్కారానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కోరారు. మంగళవారం ఈమేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు ఒక లేఖ రాసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల నుంచి తనకు వచ్చిన విన్నపాల మేరకు ఇప్పటికే ఉరవ కొండ పట్టణంలో 6 నుండి 10 రోజులకు ఒకసారి కుళాయిలకు నీటి సరఫ రా జరుగుతోందన్నారు. ఇంకా అధికం కానున్న వేసవి దృష్ట్యా తాగు నీటి ఎద్దడి తీవ్రమై పూర్తిగా ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంకను హంద్రీనీవాలో నీటి లభ్యత ఉన్నందున హంద్రీ నీవా నీటిని పం ప్‌చేసి నింబ గల్లు వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను మరొక్క సారి నింపాల న్నారు. ఈవిధంగా నింపడంవల్ల ఈ వేసవిలో కొంతమేరకు ఉపశమనం ల భించే అవకాశం ఉంటుం దన్నారు. ఈ విషయమై లక్ష ణమే తగిన చర్యలు చేపట్టి సంబంధిత అధికారు లకు ఆదేశాలు ఇచ్చి ఉరవకొ ౦డ దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆ లేఖలో కోరారు.

# షీల్డ్ కవర్‌లో టీచర్ల ట్రాన్స్‌పర్ ఆర్డర్లు...!

## విజయవాడకు వెళ్ళి డీఈవో ఆఫీసుకు తీసుకువచ్చిన ఏడి కృష్ణయ్య - ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేంత వరకు ఓపెన్ చేయకూడదని ఆదేశం - ఆ షీల్డ్ కవర్‌లో తమ పేరు ఉందో లేదోనని తెలియక అయోమయంలో టీచర్లు



జిల్లా విద్యాశాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త

ట్రాన్స్‌పర్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న టీచర్ల ట్రాన్‌పర్ ఆర్డర్లు షీల్డ్ కవర్‌లో జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చేరుకున్నాయి. ఆ ఆర్డర్లను అసిస్టెంట్ డైరెక్టర్ స్వయంగా తీసుకురావడం విశేషం. అనంతపురం జిల్లా విద్యాశాఖలో దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న దాదాపు 200 మందికి పైగా టీచర్లు (స్కూల్స్ అసిస్టెంట్లు, ఎస్జీటీ)లు దగ్గర్లోని ఖాళీ స్థానాల్లోకి ట్రాన్స్‌పర్ కావడానికి గత నాలుగు నెలల క్రితం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ట్రాన్స్‌పర్ కోసం దరఖాస్తు చేసుకున్న టీచర్ల రిమార్క్స్ పంపించాలని, ఆర్డర్లను తామే పంపిస్తామని రాష్ట్ర విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖకు ఆదేశాలు వచ్చాయి. ఆ విధంగా ఏఏ టీచర్ల రిమార్క్స్ అడిగారో ఆ టీచర్ల రిమార్క్స్‌ను జిల్లా విద్యాశాఖ అధికారులు పంపించారు. చాలా మంది టీచర్లు (ఎస్జీటీ) కోరుకున్న స్థానాలు ఖాళీగా లేవని కూడా పంపించారు. రిమార్క్స్ పంపించిన టీచర్ల ఆర్డర్ల జీవో, కమీషనర్ ఉత్తర్వులు డిసెంబర్ ఆఖర్ లేదా జనవరి లోపు పంపిస్తామని రాష్ట్ర విద్యా శాఖ నుంచి జిల్లా విద్యాశాఖకు సమాచారం వచ్చింది. అయితే రాష్ట్ర విద్యాశాఖ చెప్పిన సమయానికి ఆర్డర్లను జిల్లాకు పంపించలేదు. దీంతో ట్రాన్స్‌పర్ కోసం దరఖాస్తు చేసుకున్న టీచర్లు గత నాలుగు నెలలుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే టీచర్ల ట్రాన్స్‌పర్ ఆర్డర్ల జీవో, కమీషనర్ ఉత్తర్వులను తయారు చేసిన తర్వాత వాటిని తీసుకెళ్ళడానికి సంబంధించిన అధికారిని పంపించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి డీఈవోకు ఆదేశాలు వచ్చాయి. డీఈవో పరీక్షల ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తుండటంతో ఏడి క్రిష్ణయ్యను రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి పంపించారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికా రులు టీచర్ల ట్రాన్స్‌పర్ ఆర్డర్లను ఒక షీల్డ్ కవర్‌లో పెట్టి ఏడికి ఇచ్చి పంపించడంతో ఆయన మంగళ వారం ఉదయం జిల్లా విద్యాశాఖ కార్యాల యానికి తీసుకువచ్చారు. ఆ షీల్డ్ కవర్‌ను తాము ఎప్పుడు చెబితే అప్పుడే ఓపెన్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారు లు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి నట్లు తెలిసింది. దీంతో ఆ షీల్డ్ కవర్‌ను ఓపెన్ చేయకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో భద్రపరిచారు. ఈ విషయాన్ని ట్రాన్స్‌పర్ కోసం దరఖాస్తు చేసుకున్న టీచర్లు తెలుసుకొని ఆ షీల్డ్ కవర్‌లో తమ పేరు ఉందో లేదోనని తెలుసుకోవడానికి జిల్లా విద్యాశాఖ కార్యా లయానికి వెళ్తున్నారు. అక్కడ సరైన స్పందన లేకపోవడంతో ఆ షీల్డ్ కవర్‌లో తమ పేరు ఉందో లేదో తెలియక టీచర్లు అయోమయానికి గురవుతున్నారు. అయితే ఆ షీల్డ్ కవర్‌ను ఓపెన్ చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎప్పుడు అనుమతి ఇస్తారో?, వ్పుడు ఓపెన్ చేస్తారో?, ఓపెన్ చేసిన తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారులు ట్రాన్స్‌పర్ ఉత్తర్వులు ఎప్పుడిస్తారో అన్నది విద్యాశాఖ అధికారులకే తెలియాల్సి వుంది.

# లోకేష్ శంఖారావం సభ విజయవంతం చేద్దాం

## - రా కదలి రా సభ గ్రాండ్ సక్సెస్ - పెనుకొండ నియోజకవర్గ టిడిని, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ



మాట్లాడుతున్న పెనుకొండ నియోజ కవర్గ టిడిపి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

పెనుకొండ, మార్చి 5 ప్రభాతవార్త

ఈ నెల 7న పెనుకొండలో నిర్వహించనున్న లోకేష్ శంఖారావం సభ విజయవ ంతం చేద్దాం అని పెనుకొండ నియోజకవర్గ టిడిపి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా కదలి రా చివరి బహిరంగ సభ విజయవంతం చేసినందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 7వ తేదిన గురువారం సాయంత్రం 3 గంటలకు పెనుకొండ శంఖారావం సభకు వస్తున్నారని తెలిపారు. శంఖారావం సభకు పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోలీసులు చేయాల్సిన విధులపై ప్రత్యేక శిక్షణ - జిల్లాఎస్పీ దిశా నిర్దేశం



మాట్లాడుతున్న ఎస్పి మాధవరెడ్డి

పుట్టపర్తి, మార్చి 5 ప్రభాతవార్త

ఎన్నికల విధి విధానల, విధులు పట్ల పోలీస్ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్పరెన్స్ హాల్‌లో ఎలక్షన్ సెల్ పోలీస్ సిబ్బంది కి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసులు పాటించాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన విధులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు గల పోలీసుల పాత్ర విధులు, ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమలు, ఎన్నికలలో అక్రమాలకు అడ్డు కట్ట, శాంతి భద్రతల పరిరక్షణ, తదతర అంశాలపై ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ఈ శిక్షణలో భాగంగా ఎన్నికలకు సంబంధించిన పలు విషయాల పై క్షుణ్ణంగా అవగాహన చేశారు. ఎన్నికల సమయంలో బాగా పని చేసి ప్రాధాన్యమైన సమాచారాన్ని పక్కగా అందించే విధంగా విధులు నిర్వహిం చాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ బాలసుబ్ర హ్మణ్య ంరెడ్డి, దిశా విక్రమ్, సెబ్ ఎస్పై ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం

## - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ



ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు అనుభవం నేడు రాష్ట్రానికి అవసరమని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని రాచేపల్లి గ్రామంలో బాబుషూ రిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతు కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సాయం, మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచితప్రయాణం, ప్రతి ఇంటిలో బడికి వెళ్లే విద్యార్థులు ఎందరున్నా ఒక్కొక్కరికి 15వేలు, ప్రతి ఇంటిలోని మహిళకు నెలకు 1500 అందిస్తామని అన్నారు. అనంతరం ఆమె గ్రామస్తులకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ జడ్పిటిసి శాలిని, మాజీ ఎంపిపి అమృత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1500 మంది ఓటర్ల దాటితే అనుబంధ పోలింగ్ కేంద్రం

మొదటిపేజి తరువాయి... పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామని, రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో ఎన్నికల ప్రక్రియను కూడా సమర్థంగా నిర్వహిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశ్వారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల సంఖ్యను అనుసరించి జిల్లాలో 1516 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేవామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆయా పోలింగ్‌కేంద్రాల పరిధిలో అనుబంధ పోలింగ్‌కేంద్రం ఏర్పాటు చేస్తామని పేపర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు బిజెపి పార్టీ జి.ఎస్.అమర్, సిపిఎం పి.గంగాధర్, బిఎస్‌పి పార్టీ గోవింద్, సుబ్బరాయుడు, ఏఎంపిడి దండు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పుట్ల గంగాధర్, టిడిపి పార్టీ ప్రతినిధి మనోహర్, సామకోటి ఆది, సిపిఐ పార్టీ ప్రతినిధి ఆంజినేయులు, జనసేన పార్టీ అబ్దుల్, ఆయా నియోజకవర్గాల డిప్యూటీ తహశీల్దార్‌లో కలెక్టరేట్ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 వేలమందితో సభ ఏర్పాటు చేసి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా చంద్రబాబు

మొదటిపేజి తరువాయి... హాజరవుతారన్నారు. తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ఫెడరేషన్‌కు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన డెయిరికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లను మహిళా పాడి రైతులకు అందజేస్తామని, డెయిరీ నిర్వహణ బాధ్యతలుకూడా పాడి రైతులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తెలుగుదేశం ప్రకటించిన అభ్యర్థులకు పార్టీ శ్రేణులు సహకరించడం లేదు. పెనుకొండలో నిర్వహించిన రా కదలిరా సభకు వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలను చూసి అర్థమవుతోందన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేలను తిట్టేందుకే చంద్రబాబు వచ్చినట్లు అర్థమైంది. చంద్రబాబుకు వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదనేది ఆయన మాటలను చూస్తే అర్థమవుతోందన్నారు. పార్టీ అధినేత వస్తుంటే కార్యకర్తలను తీసుకొద్దామనే ఆలోచనలు కూడా వారి అభ్యర్థులు చేయలేని గందరగోళంలో ఉన్నారని వెల్లడించారు. రాప్తాడులో సిద్ధం సభకు ధీటుగా సభ పెడతామని చెప్పి సాధ్యం కాదని భావించి పెనుకొండకు మార్చుకున్నారన్నారు. 20వేల మందితో సభ ఏర్పాటుచేసి సిద్ధం సభకు పోటీ అనుకుంటే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంటుందన్నారు. సభలకు మీకు జనం లేరు. పార్టీ బలమూ లేదు. మరి ఏ మొహం పెట్టుకని మాట్లాడుతున్నావు చంద్రబాబు సీట్లుకేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన చంద్రబాబు, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సర్చ్ కమిటీని పెట్టుకున్నారన్నారు. జాకీ సంస్థ పారిపోయిందంటూ 2018లోనే ఒక దినపత్రికలో కథనం రాసింది. అప్పుడు మీరెందుకు ఖండించలేదు అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అధికారంలోకి రాగానే అమలు చేయకుండా తుంగలో తొక్కినందుకు ముందుగా నువ్వు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆ తర్వాతే ఓట్లు అడగాలి. అపద్దాలన్నీ నువ్వు మరిచిపోయినట్లే ప్రజలు కడా మరిచిపోయి ఉంటారని అనుకుంటున్నావు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీరేంచేశారో. మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పి ఓట్లు అడగండన్నారు.

# .ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల కిడ్నాప్ కేసులో 3 జైలు శిక్ష రూ.2వేలు జరిమానా

అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి

2017 సంవత్సరం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.జయచంద్ర(6), తండ్రి రామాంజి, మసీదు కొట్టాలు, అనంతపురం అను అబ్బాయిని కనగానపల్లి మండలం, తూంచెర్ల గ్రామానికి చెంఎదిన కొలిమి కుతిజ ప్రస్తుత నివాసం కొడిమి కొట్టాలు అనంతపురం రూరల్ మండలం అను ఆమె బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో కొలిమి కుతిజపై అనంతపురం టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో సిఆర్ నెంబర్ 21/2017 యు/ఎస్ 363 (ఎ) ఐపిసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసును విచారించిన మొదటి అడిషనల్ జ్యూడిషియల్‌మెజిస్ట్రేట్ ఆప్ ఫస్ట్ క్లాస్ పవిత్ర విచారన జరిపి, నేరము రుజువు అయినందున సోమవారం ముద్దాయి కొలిమి కుతిజకు 3 నెలలు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధించారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా కృషి చేసిన ఎపిపి పవై.సుచిత్రని, అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది హెచ్‌సి-2247, సాలప్ప, పిసి-755 జగదీష్, పిసి-1636 ఎం.కుమార్‌లను అనంతపురం అర్బన్ డిఎస్‌పి అభినందించారు.

# లేపాక్షిలో 7 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు - పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తాం - లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ రామానందన్, ఇఒ నరసింహమూర్తి



లేపాక్షి ఆలయ ముఖద్వారం



లేపాక్షి ఏకశిలా నంది

లేపాక్షి, మార్చి 5 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహోత్సవాలను ఈ నెల 7వతేదీ నుండి 11వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పేర్కొన్నారు. గతంలో కంటే ఘనంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పాటు వివిధ రకాల పుష్పాలతో అలంకరించడం జరుగుతుందన్నారు. 7వతేదీ ఉదయం మహాగణ పతి, సుదర్శన హోమం, స్వామివారి గ్రామోత్సవం, సాయంత్రం ధ్వజారోహణం, అంకురార్పణ, 8న అభిషేకాలు, దీపోత్సవం, రుద్రహోమం, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం, వృషభ వాహనోత్సవం, సాయంత్రం యమ పూజలు వైభవంగా జరుగుతాయన్నారు. సాయంత్రం 6 నుండి 9వతేదీ ఉదయం 6 గంటల వరకు జబర్దస్త్, ఢీ షో, ఆర్కెస్ట్రా సాంప్రదాయ సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 9న ఉదయం అభిషేకాలు, అర్చనలు, 10 గంటలకు రథ సంప్రోక్షణ, 11 గంటలకు ధవనోత్సవం, మధ్యాహ్నం 1 గంటకు స్వామివారి బ్రహ్మరథోత్సవం, సాయంత్రం దూలోత్సవం, 10న అభిషేకాలు, 10 గంటలకు సింహ వాహనోత్సవం, 11 గంటలకు చండీ హోమం, రెండు గంటలకు మహా పూర్ణాహుతి, రాత్రి 10 గంటలకు ముత్యాలపల్లకి, కీలుగుర్రాల ప్రదర్శన, 11న అభిషేకాలు, అర్చనలు, వసంతోత్సవం, ధ్వజవరోహణ కార్యక్రమం, రాత్రి 7 గంటలకు శయనోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని రామానందన్ పేర్కొన్నారు. లేపాక్షి గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరూ శివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆలయ ఇఒ నరసింహమూర్తి తెలిపారు. అగామికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని వారు తెలిపారు.

# సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే జగనే సీఎం కావాలి

## - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



చెన్నేకొత్తపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, మీ బిడ్డను ఇంకోసారి ఆశీర్వదించాలని, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో నూతనంగా సబ్‌స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సాయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని, జగన్ ఉన్నన్ని రోజులూ మహిళల కళ్లల్లో క న్నీళ్లు రాకుండా చూసుకుంటారన్నారు. ఇంత భరోసా కల్పిస్తున్న నాయకుడిని మళ్లీ ఆశీర్వదించాలని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో రాప్తాడులో 25వేల ఓట్ల మెజార్టీతో మీ బిడ్డను గెలిపించారని గుర్తు చేశారు. ఈ సారి కూడా మంచి మనసుతో బంపర్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పిటిసి మైలారం గోవిందరెడ్డి, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



లబ్దిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త

నవరత్నాలు, పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా మంగళవారం మార్కెట్‌యార్డు ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేయించి ఇంటి పట్టాలను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండల, పట్టణం పరిధిలో దాదాపు 6 వేల మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళ సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నడూలేని విధంగా ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేయించి ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరోమారు తనతో పాటు ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్ పర్సన్ భవాని, వైస్‌చైర్‌పర్సన్ మైమూన్, కమీషనర్ వెంకటరమణ, మార్కెట్‌యార్డుచైర్మన్ ఎస్‌వి ఆర్ మోహన్, పార్టీ సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, పార్టీ పట్టణాధ్యక్షులు సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జనగర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి రూరల్ మార్చి 05 ప్రభాతవార్త

పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట స్వగ్రామమైన నల్లశింగయ్యగారిపల్లిలో వైసీపి గిరిజన గర్జన పోస్టర్లు మంగళవారం పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మార్చి10వ తెది ఆదివారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యలయన ముందు గల ప్రాంగణంలో జరిగే వైసీపి గిరిజన గర్జన కార్యక్రమానికి గిరిజన సోదరులందరు హజరయ్యి విజయవంతం చెయ్యాలని పిలపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో గిరిజనులకు పెద్దపీట వేసి, వారికి అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం జగన్నన్న ప్రభుత్వం అన్నారు. గిరిజన సోద రులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్నను మరోసారి ఆశీర్వ దించి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు దుంగావత్ రమేష్‌నాయక్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు పెడపల్లి తిరుపాల్ నాయక్, గోరంట్ల సర్పంచ్ సరోజ, నాగే నాయక్, గిరిజన సంఘం నాయకులు రవీ నాయక్, ప్రజాప్రతి నిధులు తది తరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



గ్రామ సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే

నల్లచెరువు, మార్చి 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనంను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు పరిచేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి గడిచిన కొద్దికాలంలోనే గత 30 సంవత్సరాలలో ఎన్నడూ చేయనటువంటి అభివృద్ధి చేశారన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ అన్న బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడుకి సంక్షేమ ఫలాలను వాలంటీర్ ద్వారా ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రజల మధ్యవర్తిత్వాన్ని పూర్తిగా పక్కన పెట్టారన్నారు. మండల కార్యాలయాల ముందు పగిగాపుల పరిస్థితి నుండి నేడు గడప వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని రంగాలను సమానంగా అభివృద్ధి పరుస్తూ పేదవారికి ఆధునిక విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను యావత్ దేశం మొత్తం ఒక రోల్ మోడల్ రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నన్నీ రోజులు ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ఏదో వంకతో జగనన్నపై బురదచల్లాలని చూస్తున్నారన్నారు. వీటన్నిటినీ ప్రజలు గమనించాలన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజా సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా భావించి జన రంజకమైన పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలి పారు. మంచి భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన కాంట్రా క్టర్‌ను, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికమార్, ఎంపిడిఓ రాణెమ్మ, ఎంపిపిలు రమణారెడ్డి, వైఎస్ ఎంపిపిలు, నారాయణస్వామి, పంచాయతీ సెక్రటరీ రమణమ్మ నాయుడు, ఉత్తన్న, ఎంపిటిసిలు జొన్నసుజాత, సద్దపల్లి సుమియా, రఫీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, యనమల ఆనందరెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, సాని హరినాథ్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, గోవింద్‌రెడ్డి, నాగభూషణ, హరి, మంజునాథనాయుడు, యాదవ్, బోలే సుధాకర్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## - అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి

అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి

అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి స్పష్టం చేశారు. డ్రిప్పు వైపుల చోరీలో పోలీసుల తీరుపై రైతుల ఆగ్రహం అనే శీర్షికన ఓ పత్రికలో ఈ రోజు కథనం ప్రచురితమైందన్నారు ఈ కథనంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అసలు జరిగింది. ఇదీ.. నార్పల మండలం కర్నపుడిక రగామానికి చెందిన కుం కము జయసింహా అదే గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిన బోలోరోకు డ్రైవరుగా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 14న రాత్రి పుట్లూరు మండలం కడవకల్లు గ్రామ సమీపంలో బాడుగ నిమిత్తం కడవకల్లు గ్రామానికి వచ్చి తిరిగి వెళ్లేటప్పుడు ఆ గ్రామ సమీపంలోని ఓ తోట దగ్గర ఆపి అక్కడ ఉన్న డ్రిప్ పైపును బొలేరో వాహనంలోకి వేసుకోవడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో అటుగా తోట దగ్గర నుంచి వస్తున్న కడవకల్లు గ్రామానికి చెందిన రైతు చూసి విచారించడానికి ప్రయత్నించగా బోలెరో డ్రైవర్ ఎటువంటి సమాధానం చెప్పకుండా వాహనాన్ని స్టార్ట్ చేసుకొని వెళ్లిపో యాడు. ఈ విషయంలో రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పుట్లూరు పోలీసులు విచారణ చేసి సదరు వాహనం, డ్రైవర్‌ను గుర్తించారు. బోలరోను, దాని డ్రైవర్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించారు. సదరు విచారణలో ఎటువంటి నేరంచేయలేదని వెల్లడైందన్నారు. అదే విధంగా డ్రైవర్ జయ సింహాపై ఏమైనా కేసులు ఉన్నాయా అని చెక్ చేశారు. ఎటువంటి కేసు నమోదు కాలేదని తెలిసినందున అతనిపై ముందస్తు నిఘా ఉంచడానికి మార్చి 1న పుట్లూరు ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేయించి బోలెరో వాహనాన్ని సదరు ఓనర్‌కు అప్పగించారు. ఈ విషయంలో ఎవరి ఒత్తిడి లేదు. డబ్బు ఎవరూ తీసుకోలేదు. సదరు వార్తలో ఎలాంటి నిజం లేదు. ఇలాటి వార్తలు ప్రచురించేటప్పుడు కచ్చితమైన ఆధారలు సేకరించానలి డిఎస్పీ సూచించారు.